# Campus Recruitments at Andhra University

## In collaboration with Intel® Teach Program and National Educators Network, Vizag

## Press & Media Coverage

### Publication: Andhra Jyoti, 24th May '09



ఉపాధ్యాయుల ఉద్యోగ మేళాకు

మంచి స్పందన

1,600 మంది హాజరు

### Publication: Andhra Prabha, 22nd May '09



Andhra .Prabha, 22nd May 09 విశాఖ సిటీ 7

ఉపాధ్యాయ ఉద్యోగాలకు

జాబ్‌మేళా రేపు

సిరిపురం, మే 21 (ఆన్‌లైన్) మాస్టర్ ట్రైనర్ క్లబ్ ఆధ్వర్యంలో ఈనెల 23వ తేదీ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉపాధ్యాయ ఉద్యోగాలకు జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్టు ఎయు ఫ్యాకల్టీ ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య కెవి.సుబ్బారావు చెప్పారు. గురువారం విజెఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన బి ఇడి, డి ఇడి, ఎం ఇడి, ఎంపి ఇడి కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు క్యాంపస్ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చునని చెప్పారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు తమ పాఠశాలల్లో ఉపాధ్యాయులను ఈ క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసుకుంటారని చెప్పారు. అన్ని పాఠ్యాంశాలకు చెందిన ఉపాధ్యాయులను ఎంపిక చేసుకుంటారన్నారు. భాషా పండితులు, పిఇటి, వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాలకు కూడా ఎంపిక జరుగుతుందని ఆయన చెప్పారు. ఎంపికైన వారి అర్హతలు, అనుభవాన్ని అనుసరించి నెలకు రూ.4 వేలు నుంచి రూ. 25 వేల వరకు జీతాలు ఉంటాయని చెప్పారు. గత ఏడాది 25 పాఠశాలలకు 200 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేశామని చెప్పారు. ఈసారి 500 ఖాళీలున్నట్టు చెప్పారు. క్యాంపస్ ఇంటర్వ్యూలను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య బీల సత్యనారాయణ ప్రారంభిస్తారని, రిజిస్ట్రార్ గౌరవ అతిథిగా పాల్గొంటారని సుబ్బారావు చెప్పారు. మాస్టర్ ట్రైనర్ క్లబ్ కార్యదర్శి ప్రసన్నకుమార్ పాండలు పాల్గొన్నారు.

# Publication: Bay News, 21st May '09

## Campus interviews for MTC schools on May 23

**Bay News Network**
**Visakhapatnam, 5/21**

Master Trainer Club (MTC), Visakhapatanam with support from Intel in collaboration with the Department of Education, Andhra University will conduct campus interviews for Master Trainer Club's schools for the second consecutive year to help recruit teachers who are trained to use innovative teaching methods to enhance the teaching-learning process in the classrooms, said Prof K Subba Rao, Dean, Faculty of Education, Andhra University, Vizag.

Speaking to the mediapersons at VJF here on Thursday, Rao said that the interviews were being conducted for recruitment of teachers in private and unaided schools in Visakhapatnam and its vicinity. He said that the Andhra University was providing platform to hold interviews for trained teachers in **D Ed, B Ed, B Ed (Spl), B P Ed, MP Ed, MA** (Edn) and M **Ed**, who are interested in seeking career opportunities at various schools in city.

Most of the member schools are using innovative teaching methods to enhance the teaching-learning process in the classrooms "We have already informed the schools affiliated to Andhra University about the interviews," he said.

The objective of the campus interview is to provide a good meeting ground for the school and the graduating students who were interested in seeking career opportunities at various schools in the city and to enable member schools to recruit trained teachers who are ready to use technology in the teaching and in the learning process.

"We conducted the same type of interviews last year. More than 200 teachers were recruited in English and Telugu media in about 20 schools," he said. Candidates should make their own arrangements to attend the interview. It was a walk-in **interview, he said. Candidates should register their names at 8.30 am at the venue. There would be no registration fee** and everything would be borne by Intel. Further details can be had on phone nos 9963366788, 9885024899, 9642008791 and on 0891 2844130.

Vice Chancellor of Andhra University Beela Satyanarayana would inaugurate the interviews to be held at the Institute of Advanced Studies in Education (IASE), Andhra University on May 23, 2009 between 10 am and 5 pm.

Speaking on the occasion Prasanta Kumar Panda, Secretary, Master Trainer Club (MTC) was a club of teachers of North Andhra. It had 40 member schools and 400 active members. It would train the teachers in project based learning and develop higher order thinking skills.

Its aim was to let the child think and do away with 'byhearting' to secure more percentage, he said. "When the IT companies can conduct the Job Fairs, why not us?". Hence this job fair, he said adding that last year the job fair was big a success. "This year we are expecting 25 schools to participate to fill 500 vacancies," he added.

# Publication: Eenadu, 22nd May '09

Eenadu, 22nd May 09

## 23న టీచర్లకు క్యాంపస్ ఇంటర్వ్యూలు

డాబాగార్డెన్స్ : టీచింగ్‌లో శిక్షణ పొందిన వారికి ఈనెల 23న క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ విద్యా విభాగం మాస్టర్ ట్రైనీ క్లబ్, ఇంటెల్ టీచ్ ప్రోగ్రాం సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ ఇంటర్వ్యూల్లో దాదాపు 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. ఈ విషయాన్ని ఏయూ ఎడ్యుకేషన్ విభాగం డీన్ ఆచార్య కె.వి. సుబ్బారావు వెల్లడించారు. వైజాగ్ జర్నలిస్ట్ల ఫోరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 200 మందికి వివిధ పాఠశాలల్లో టీచర్లుగా అవకాశాలు లభించాయని చెప్పారు. ఈసారి 23న ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు వరకూ ఏయూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లిష్, మాథ్స్, సైన్సు, ఎస్సెస్సీ, ప్రైమరీ, కంప్యూటర్స్ వంటి రంగాల్లో ఉంటాయని చెప్పారు. 23న ఉదయం ఎనిమిదిన్నర నుంచి ఇంటర్వ్యూలు జరిగే ప్రాంతంలో ఆసక్తి కలిగిన వారి పేర్లను ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకుంటారని వెల్లడించారు. డీఈడీ, బీఈడీ, ప్రత్యేక డీఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ, ఎం.ఎ. ఎడ్యుకేషన్, ఎంఈడీ పూర్తి చేసుకున్న వారు అర్హులని వివరించారు. 98850 24899, 96420 08791, 99633 66788 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలోకి వచ్చే శ్రీకాకుళం మొదలు కృష్ణా జిల్లా వరకూ అర్హులైన అభ్యర్థులు ఇంటర్వ్యూకు హాజరుకావచ్చని సుబ్బారావు కోరారు.

## Publication: Eenadu, 24th May '09

# పాఠశాల విద్యతోనే అభివృద్ధి

ఎ.యు. వి.సి. సత్యనారాయణ

[illegible]



పేర్లు నమోదు చేసుకుంటున్న అభ్యర్థులు

## Publication: Hindu, 23rd May '09

# VISAKHAPATNAM TODAY

**Master Trainer Club, Vizag:** Inauguration of campus interviews for trained graduates by AU VC, IASE, AU campus. 10 a.m.

Published by N. Ram at Chennai and printed by T.V. Suresh at 199/1 & 199/2, Industrial Park, IDA, Block D, Chinag

## Publication: Indian Express, 23rd May '09

# CAMPUS INTERVIEW

**Express News Service**
**Visakhapatnam, May 23**

FOLLOWING overwhelming response to campus interviews for school teachers, Intel Teach Program in colloboration with Department of Education, Andhra University conducted the interviews for the second consecutive year on the university premises today.

Inaugurating the programme, Andhra University's Vice-Chancellor B Satyanarayana said the schools should focus on 21st century skills like problem solving, communication skills and team work. AU Registrar Prasad Reddy stressed the right to education for the students till school level for rapid development of the society. He complimented the Intel for taking up several community social responsibility programmes.

The university's Dean, Faculty of Education, KP Subba Rao, Master Trainer Club, Secretary, Prasanta Kumar Panda also spoke.

**Indian Express, 24th May 09**

## Publication: Leader, 22nd May '09

# 23న జాబ్ మేళా



విశాఖపట్నం, మే 21(న్యూస్‌లీడర్): ఇంటెల్ సహకారంతో ఈ నెల 23న ఆంధ్రాయూనివర్సిటీలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు మాస్టర్ ట్రైనర్ క్లబ్ కార్యదర్శి ప్రశాంతకుమార్ పండా తెలిపారు. గురువారం వీజేఎఫ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో అర్హతగల ట్రైనర్స్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం తదితర జిల్లాల నుంచి విచ్చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులు ట్రైనర్లను చేర్చుకుంటారని తెలిపారు. పి.ఇ.టి., యోగా, కంప్యూటర్, మార్షల్ ఆర్ట్స్, స్విమ్మింగ్ తదితర ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు జరుగుతాయని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో ఏయూ ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ కె.పి.సుబ్బారావు పాల్గొన్నారు.

**Leader, 22nd May 09**

## Publication: Leader, 24th May '09

# ఏయూలో విద్యా సంస్థల జాబ్ ఫెయిర్

[illegible]

**Leader, 24th May 09**

# Publication: Praja Shakti, 24th May '09

2 విశాఖ Praja Shakti, 24th May 09 ప్రజాశక్తి

## 21వ శతాబ్దపు నైపుణ్యాన్ని అలవరచాలి

### టీచర్ల క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విసి ప్రొఫెసర్ బీలా సత్యనారాయణ

ప్రజాశక్తి-విశాఖపట్నం



క్యాంపస్ ఇంటర్వ్యూలు ప్రారంభిస్తున్న ఏయు విసి బీలా సత్యనారాయణ తదితరులు

# Publication: Saakshi, 22nd May '09

### రేపు టీచర్ పోస్టుల భర్తీకి

## క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, న్యూస్‌లైన్:

# Publication: Saakshi, 24th May '09

Saakshi, 24th May09 | స్థానికం

## క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన



ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులు, (అంతర చిత్రం) కుటుంబ సభ్యులతో కలిసి దరఖాస్తు నింపుతున్న అభ్యర్థి

- వెయ్యి మంది హాజరు
- ప్రాథమికంగా 220 మంది ఎంపిక

## Publication: The Hindu, 25th May '09

in IISc, Bangalore.

### Good response for campus interviews

The campus interviews for teachers in schools, conducted for the second successive year by the Intel Teach Program in collaboration with AU's Department of Education received good response as 220 out of the 1,000 candidates who turned up for interviews have been selected for the next round of interview as well as recruitment. Prof. Satyanarayana inaugurated the camp and urged the school managements to concentrate on the needs of future and prepare children with good qualities.

Dean Faculty of Education K.P. Subba Rao explained about the campus interviews. Secretary of Master trainers Club P.K. Panda said the club has so far trained 2000 teachers under the Intel Teach program. Ms. K. Radha Chary of Intel Teach, Assistant Professor of AISE T. Sharon Raju and others participated.

## Publication: Vaartha, 24th May '09

### విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల శ్రద్ధ వహించాలి

ఓల్డ్‌టౌన్, మే 23, ప్రభాతవార్త

విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆంధ్రాయూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ బీలా సత్యనారాయణ అన్నారు. శనివారం ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో విద్య ఉపాధి అవకాశాలు ఉన్నా చాలామంది వెనుకబడి వున్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని చెప్పారు. పిల్లల ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాల సహకారం అందించాలని కోరారు. అనంతరం ఉపాధ్యాయుల పోస్టులకు దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 1000 మంది ప్రభుత్వ పాఠశాలకు ఖాళీలను ఉపాధ్యాయులను ఎన్నుకోవడానికి రాత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయ వృత్తిని ఎన్నుకొని సమాజ అభివృద్ధికి దోహదపడాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్ ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రసాద్‌రెడ్డి, ప్రొఫెసర్ కె.వి.సుబ్బారావు, పలువురు పాఠశాల కె.వి.సుబ్బారావు పలువురు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



సమావేశాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న వీసీ

# Publication: Vision, 22nd May '09

## 23 ఎయులో క్యాంపస్ ఇంటర్వ్యూలు

**విశాఖపట్నం, మే 21 (న్యూస్‌విజన్):**
ట్రెయిన్డ్ టీచర్స్‌కు ఈ నెల 23న ఏయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్‌లో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఏయు ఎడ్యుకేషన్ విభాగం డీన్ ప్రొఫెసర్ కె.వి.సుబ్బారావు తెలిపారు. గురువారం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాస్టర్ ట్రెయినర్స్ క్లబ్ (విశాఖ) కార్యదర్శి ప్రశాంత కుమార్ పాండా, 'ఇంటెల్' ఫ్రీ సర్వీసు మెంటార్ రాధాచారిలు పాల్గొన్నారు. డి.ఇడి., బి.ఇడి., ఎం.ఇడి., ఎం.ఏ (ఎడ్యుకేషన్) బి.పి.ఇడి శిక్షణ పొందిన వారు 23వ తేదీ ఉదయం 10 గంటల నుంచి 5 గంటల వరకు జరిగే వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. ఇప్పటికి 20 పాఠశాలల్లో వున్న ఖాళీల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి వున్న పాఠశాలల వారు కూడా తమను సంప్రదించి అర్హులైన ఉపాధ్యాయులను ఎంపిక చేసుకోవచ్చన్నారు. ఆంధ్రాయూనివర్శిటీ, ఇన్ఫో వెబ్ సైట్‌లో పూర్తి వివరాలున్నాయన్నారు. అభ్యర్థులు బయోడేటా, ఫొటోతో నేరుగా హాజరు కావచ్చు. ఎలాంటి రుసుము వసూలు చేయరు. వివరాలకు 9642008791కు సంప్రదించాల న్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లు పాల్గొంటారు.

# Publication: Vision, 24th May '09

## విజన్ రౌండప్



ట్రెయిన్డ్ టీచర్స్‌కు ఆంధ్రా యూనివర్శిటీలో శనివారం టీచర్ల నియామకానికి సంబంధించి క్యాంపస్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ బీలా సత్యనారాయణ, రిజిస్ట్రార్ ప్రసాదరెడ్డి, మాస్టర్ ట్రెయినర్స్ అధ్యక్షుడు పాండ, ఇంటెల్ ప్రతినిధి రాధాచారి, ఏయూ ఎడ్యుకేషన్ డీన్ ప్రొఫెసర్ కె.వి.సుబ్బారావులు పాల్గొన్నారు. కోస్తాంధ్ర జిల్లాలకు చెందిన అభ్యర్థులు హాజరయ్యారు.
(న్యూస్‌విజన్ - విశాఖపట్నం)

# Publication: Vision, 19th May '09

### ట్రెయిన్డ్ టీచర్స్‌కు

## క్యాంపస్ ఇంటర్వ్యూలు

విశాఖపట్నం, మే 18 (న్యూస్‌విజన్): వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకానికి ఏయూలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ ఎడ్యుకేషన్ (ఐఏఎస్ఇ)లో ఈ నెల 23న ఉదయం పది నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఇంటెల్ ఫ్రీ సర్వీస్ మెంటార్ రాధాచారి సోమవారం తెలిపారు. ఏయూ ఎడ్యుకేషన్ విభాగం డీన్ ప్రొఫెసర్ కె.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు. డీఇడి, బీఇడి, ఎంఇడి, బీపీఇడి చేసిన వారు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని చెప్పారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదన్నారు. ట్రెయిన్డ్ టీచర్స్, గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వాహకులు పూర్తి వివరాలకు 9642008791 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.